# పూర్వ వైభవం ఖాయం

- ప్రాంగణం పసుపుమయం
- చరిత్రలో నిలిచిపోతుంది
- ఆహ్వాన, ఆర్థిక కమిటీ కన్వీనరు ప్రత్తిపాటి



యువగర్జన ప్రాంగణం వద్ద బెలూన్లు ఆవిష్కరిస్తున్న యనమల, ప్రత్తిపాటి, కోడెల

గుంటూరు, న్యూస్‌టుడే

యువగర్జనకు సర్వం సిద్ధమైంది. అన్ని ఏర్పాట్లు తొంభై శాతం పూర్తయ్యాయి. మంగళవారం తెల్లవారేసరికి మిగిలిన పది శాతం పనులు పూర్తవుతాయి. యువగర్జనతో జిల్లాలో, రాష్ట్రంలో పార్టీకి పూర్వవైభవం ఖాయమని తెదేపా జిల్లా అధ్యక్షుడు, ఆహ్వాన, ఆర్థిక కమిటి కన్వీనరు ప్రత్తిపాటి పుల్లారావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ ప్రాంగణాన్ని మంగళవారం మొత్తం తుదిమెరుగులతో తీర్చిదిద్దనున్నట్లు ఆయన 'న్యూస్‌టుడే'తో చెప్పారు. యువగర్జన కోసం వందలాది మంది రేయింబవళ్లు పనిచేస్తున్నారన్నారు. రాష్ట్ర, జిల్లా పార్టీ నాయకులు అహర్నిశలు కృషిచేస్తూ అన్నివిధాలా ప్రాంగణాన్ని మెరుగ్గా తీర్చిదిద్దుతున్నారు. యువగర్జన జరుగుతున్న సుమారు 150 ఎకరాల్లోని ప్రాంగణం పసుపుమయం కాబోతోంది. బెంగుళూరు నుంచి ప్రత్యేకంగా వచ్చిన సిబ్బంది తాటిచెట్లకు సైతం ప్రత్యేకంగా లైటింగును ఏర్పాటు చేస్తున్నారు. వేలాది పసుపురంగు బెలూన్లు ప్రాంగణం పరిధిలో ఎగురుతున్నాయి. గతంలో జిల్లాలో జరిగిన మహానాడు, రైతుసదస్సులను తలదన్నే రీతిలో యువగర్జన అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చరిత్రలో నిలవబోతోంది. తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు, బాలకృష్ణ రాక సమయంలో లక్షలాది పార్టీ జెండాలతో వారికి స్వాగతం లభిస్తుందని పుల్లారావు చెప్పారు. యువగర్జనకు హాజరయ్యే

మిగతా 19లో



తెదేపా జెండాతో కళ్యాణ్‌రామ్